ఈనాడు
అమరావతి

పారిశ్రామిక అవసరాలపై అవగాహన

మాట్లాడుతున్న ప్రొఫెసర్ సాయికుమార్

తేలప్రోలు(పెనుమూడి):(లంక్షన్), న్యూస్ టుడే : ఇంజినీరింగ్ పూర్తి చేయగానే మంచి ఉద్యోగం ఆశించే విద్యార్థులు తప్పనిసరిగా పారిశ్రామిక అవసరాలపై అవగాహన పెంచుకోవాలని ఉపాధి నైపుణ్యాల శిక్షకుడు, ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ అధ్యక్షులు ప్రొ. ఎం.ఎల్. సాయికుమార్ అన్నారు. ఉపారామ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం 'మొదటి ఉద్యోగానికి సిద్ధం కావడం ఎలా' అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తరగతి గదికి, పరిశ్రమలోని కార్యస్థానానికి మధ్య వివిధ రకాల అంతరాలుంటాయని అన్నారు. సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ నైపుణ్యాలు కలిగి ఉండాలని, వాటిని సరైన విధంగా ఉపయోగించాలని చెప్పారు. సమయస్ఫూర్తి, సానుకూల దృక్పథం కలిగి ఉండాలని వివరించారు. తరగతిగదిలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ఉద్యోగంలో ఎలా ఉపయోగించగలం అనే కోణంలో ఆలోచించి పట్టు సాధించాలని సూచించారు. ప్రాథమిక సాంకేతిక నైపుణ్యాలతో పాటు, కొత్త విషయాలను నేర్చుకోవడం, బృందంలో కలసి మెలసి పని చేయడం, మానసిక, శారీరక ఒత్తిడిని తట్టుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులను కేవలం పట్టాదారులైన ఇంజినీర్లగానే కాక, ఉత్తమమైన వృత్తి నిపుణులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇలాంటి శిక్షణా సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల డైరెక్టరు డా. కె.రాజశేఖరరావు తెలిపారు. ఉపాధి నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు వీటిని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ డా.జేవీకేయస్వీ ప్రసాద్ సూచించారు. కళాశాల ఉపాధి శిక్షణా విభాగాధిపతి సంతోషి సమన్వయం చేశారు. 400మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ISO 9001 : 2015 Certified Institution
USHARAM
COLLEGE OF ENGINEERING AND TECH
www.usharama.edu.in